క్లుప్తంగా

పంటబోదె తవ్వకం పనుల పరిశీలన



పంటబోదె పనులను, మస్తర్లను పరిశీలిస్తున్న జేఈ ఆనంద్

మొగల్తూరు : మండలంలోని పలు గ్రామాల్లో పంటబోదె తవ్వకం పనులు చురుగ్గా సాగుతున్నాయి. మొగల్తూరు పంచాయతీలోని నక్కావారి పేట, ఇంజేటివారిపాలెం, పాలకమ్మచెరువు, అలాగే మండలంలోని కేపీ పాలెం సౌత్, నార్త్, శేరేపాలెం, మోడి గ్రామాల్లో పంట బోదెలను తవ్వుతున్నారు. శుక్రవారం మోడి గ్రామంలో చేపట్టిన పంట బోదె తవ్వకం పనులను, కూలీల మస్తర్లను జేఈ ఆనంద్ పరిశీలించి ఉపాధి కూలీలకు పలు సూచనలు చేశారు. వేసవిలో ఎండల నుంచి రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

12 నామినేషన్ల ఆమోదం



మాట్లాడుతున్న ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్

నరసాపురం : నామినేషన్స్ పరిశీలన శుక్రవారం ముగిసిన తర్వాత నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 12 నామినేషన్లు ఆమోదం పొందినట్టు నరసాపురం ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.అచ్యుత్‌అంబరీష్ చెప్పారు. ఆర్డీవో తన కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మొత్తం 14 నామినేషన్లు దాఖలు కాగా రెండు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు డమ్మీగా ఆయన సతీమణి శారదావాణి దాఖలు చేసిన నామినేషన్‌తో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థి లోకం సత్యనారాయణ నామినేషన్ తిరస్కరణకు గురైందని స్పష్టం చేశారు. శనివారం నుంచి నామినేషన్స్ ఉపసంహరణ ప్రారంభమవుతుందని ఆర్డీఓ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అభ్యర్థులు కచ్చితంగా పాటించాలని చెప్పారు. అభ్యర్థుల ఖర్చు విషయంలో పూర్తి నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

మొగల్తూరు: మొగల్తూరు 1వ సచివాలయ పరిధిలో ఇద్దరు వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ వి.బాబ్జిరాజు శుక్రవారం తెలిపారు. తమకు స్వేచ్ఛ లేకపోవడం, వ్యక్తిగత నిఘాతో వేధిస్తున్నారనే కారణంతో రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు పేర్కొన్నారని ఆయన వివరించారు. మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి ఇప్పటి వరకు 49 మంది వలంటీర్లు రాజీనామా చేశారని స్పష్టం చేశారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వలంటీర్లు ప్రతిరోజూ రాజీనామాలు చేస్తున్నారు. తాజాగా శుక్రవారం నరసాపురం మండలంలోని కొత్త నవరసపురం గ్రామానికి చెందిన పేరూరి రాబిన్‌పాల్ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఎంపీడీఓకు తన రాజీనామాను అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని ఇప్పటి వరకూ 120 మంది వలంటీర్లు రాజీనామా చేశారన్నారు. మండలంలో పలు ఫిర్యాదులు వచ్చిన మీదట మరో 15మందిని సస్పెండ్ చేశామని వివరించారు.

నేడు రెండు ప్రాంతాల్లో ప్రచారం

నరసాపురం : వైఎస్సార్ సీపీ తరఫున శనివారం పట్టణంలోని 9వ వార్డు టేలర్ హైస్కూల్ గ్రౌండ్ వద్ద నుంచి ప్రచారం సాగుతుందని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ శుక్రవారం విలేకరులకు తెలిపారు. వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదావాణి ఉదయం 9 గంటలు నుంచి ప్రచారం సాగిస్తారని, ముదునూరి ప్రసాదరాజు తనయుడు శ్రీకృష్ణంరాజు తూర్పుతాళ్ల-1 పంచాయితీలో ప్రచారం చేస్తారని వివరించారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ బళ్ల సురేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం వాటర్ వర్క్స్ వద్ద లైన్ వర్క్స్ పనుల నిమిత్తం నరసాపురం పట్టణంలోని లాకుపేట, పాలకొల్లు రోడ్డు, చినమామిడిపల్లి ప్రాంతాలతో పాటు మండలంలోని కొత్తనవరసపురం, పాతనవరసపురం ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పల్లెల్లో వైద్య సిరులు

- గ్రామాల్లో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల నిర్మాణం
- సొంతూరిలోనే ప్రాథమిక వైద్య సేవలు



మొగల్తూరు మండలంలోని కెపి పాలెం నార్త్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్



లిఖితపూడి వైఎస్సార్ విలేజ్ క్లినిక్

పేద ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె చెంతకే వైద్య సేవలను తీసుకువచ్చింది. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల పేరుతో ప్రతి 2,500 జనాభాకూ ఒక వైఎస్సార్ విలేజ్ క్లినిక్ ఉండేలా భవనాలను నిర్మించింది. వీటి ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వారివారి సొంతూరిలోనే ప్రాథమిక వైద్య చికిత్సలు, వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసువచ్చినట్లయ్యింది. వైద్య సేవలు పేద ప్రజలకు ఎంతో చేరువవడంతో నిత్యం ఎంతో మంది ఈ క్లినిక్‌లలో వైద్య సేవలు పొందుతున్నారు. ఆరోగ్య సిబ్బంది ఇక్కడ అందిస్తున్న సేవలకు తోడు ప్రతి నెలా రెండుసార్లు నిర్ణీత సమయాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్, నెలలో ఓ రోజు ఆరోగ్య సురక్ష తదితర కార్యకామాల ద్వారా వైద్య సేవలను విస్తృతంగా అందిస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్రంలోనే కాక, దేశ విదేశాల్లోని వారి ప్రశంసలను పొందుతుంది. ఇందుకోసం ఒక్కో భవనం రూ. 20.80లక్షల వ్యయతో నరసాపురం మండలంలో 16, మొగల్తూరు మండలంలో 17 గ్రామాల్లో వెరసి మొత్తం రూ. 6.86 కోట్లతో మొత్తం 33 క్లినిక్‌లను నిర్మించారు.

– నరసాపురం రూరల్



సారవ గ్రామంలోని వైఎస్సార్ విలేజ్ క్లినిక్



ధర్బరేవు వైఎస్సార్ విలేజ్ క్లినిక్



చామకూరిపాలెం వైఎస్సార్ విలేజ్ క్లినిక్



లక్ష్మణేశ్వరం-2లో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్



సీతారామపురం సౌత్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్



కొప్పర్రు-2 వైఎస్సార్ విలేజ్ క్లినిక్



కొత్తనవరసపురం వైఎస్సార్ విలేజ్ క్లినిక్



మల్లవరం వైఎస్సార్ విలేజ్ క్లినిక్

అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

మొగల్తూరు: నరసాపురం నియోజకవర్గంలోనూ ముఖ్యంగా మీ గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని నరసాపురం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తనయుడు శ్రీ కృష్ణంరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఓటర్లను కోరారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మొగల్తూరు మండలంలోని కాళీపట్నం పడమర గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఈ ఐదు సంవత్సరాల్లో చేకూరిన లబ్ధిని వివరిస్తూ ఎన్నికల కరపత్రాలను పంచుతూ ఓట్లను అభ్యర్థించాచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా మీ గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న కాళీపట్నం భూ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించిన ఘనత చీఫ్ విప్ ప్రసాదరాజుకు దక్కుతుందన్నారు. అంతేకాక రూ.12 కోట్లతో రెండు లైన్ల నూతన వంతెనను, కాళీప్నటం గ్రామం నుంచి పాతపాడు వరుకు రహదారి నిర్మాణం ,రూ.2.50 కోట్లతో ఆసుపత్రి భవనం కూడా ప్రసాదరాజు కృషితో అభివృద్ధి చెందాయన్నారు. రాబోయే ఎన్నికలలో మీ రెండు ఓట్లలో ఒక ఓటును అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, మరో ఓటును పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ కవురు సావిత్రి, వైస్ ఎంపీపీలు కవురు సీతామహలక్ష్మి, కైలా సుబ్బారావు, నాయకులు కర్రి ఏసుబాబు, దొంగ నాగముని, ఆంద్రాజు షరాబంద్ రాజు, కవురు ఆదినారాయణ, సుబ్రమణ్యం, జక్కంశెట్టి ఏడుకొండలు, పూతినేని శ్రీనివాస్, రేవు రాంబాబు, రేవు నారాయణమూర్తి, కోడెళ్ళి వెంకట్రావు, వేగి బాబి,దాసరి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



కాళీపట్నం పడమరలో ఓట్లు అభ్యర్థిస్తున్న కృష్ణంరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

మనసు మాట వింటూ..



కొత్తపల్లి భుజంగరాయలు (నాని)



నరసాపురం : తండ్రి 'గ్లాసు' వైపు.. బావమరిది 'ఫ్యాను' వైపు.. స్వతహాగా తానూ 'ఫ్యాను' అభిమానే అయినా.. తండ్రిని కాదని బయటపడలేక.. సొంతూరు నరసాపురంలో వైఎస్సార్‌సీపీ తరపున ప్రచారం చేయలేక సతమతమవుతున్నారు. 'ఫ్యాను'పై అభిమానాన్ని చంపుకోలేక.. అడపాదడపా తూర్పుగోదావరికి వెళ్లి రాజానగరంలో తన బావమరిది, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజా తరపున ప్రచారం చేసి వస్తున్నారు. ఇంతకీ ఆయనెవరో కాదు నరసాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగరాయలు (నాని). ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, ఓ పర్యాయం ఎంపీగా కూడా పని చేసిన తన తండ్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ఓ జూనియర్ లీడర్ తరపున ప్రచారం చేయడాన్ని చూసి ఆవేదనకు గురవుతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు గెలుపు కోసం ఆయన సతీమణి శారదావాణి గురువారం కొత్తపల్లి సుబ్బారాయుడు సొంత వార్డులో ప్రచారం నిర్వహించారు. అదే వార్డుకు వైఎస్సార్‌సీపీ తరపున కౌన్సిలర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న జూనియర్ సుబ్బారాయుడు నాని ప్రచారంలో పాల్గొనక పోయినా.. శారదావాణి వెంట ప్రచారానికి వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు అల్పాహారం ఏర్పాటు చేయడం ఇప్పుడు నరసాపురం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఒకప్పుడు గోదావరి జిల్లాల రాజకీయాల్లో ఓ చక్రం తిప్పిన కొత్తపల్లి ఎన్నో పార్టీలు మారి తన ప్రాభవం క్రమేపీ కోల్పోయినా.. ఇంటి నుంచి వ్యతిరేకత అనేది రాలేదు. ఇప్పుడు మాత్రం సొంతింటి నుంచే కొత్తపల్లిపై తిరుగుబాటు మొదలవ్వబోతోందనే చర్చ సాగుతోంది. ఇదంతా వైఎస్సార్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న అభిమానం, జనం కోసం జగన్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలన నచ్చడం వల్లేనని భావిస్తున్నారు. దీనికి బలం చేకూరుస్తూ ఇప్పటి వరకు నాని తండ్రితో పాటు జనసేన కండువా కప్పుకోకపోవడం విశేషం.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

నరసాపురం రూరల్: నరసాపురంలోని శ్రీ ఆదికేశవ ఎంబేరుమనార్ స్వామి వారి బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులుగా అద్యంతం వైభవంగా జరుగుతున్నాయి. మే 2 వరకూ జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామి వారు వాహనాల్లో ఆలయ మాఢవీధుల్లో ఊరేగిన అనంతరం తీర్థప్రసాదాల వినియోగం జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం సూర్యప్రభ వాహనం , రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం, సాయంత్రం తిరుమంజనం ఆలయాల్లో పలు ఉత్సవాలను సైతం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు కె.వెంకటాచార్యులు ఆలయ విశిష్టతను, ఆయా వాహనాల ప్రాధాన్యతను భక్తులకు వివరించారు.



సూర్యప్రభ వాహనంలో ఊరేగుతున్న స్వామివారు

నృత్య దినోత్సవాలకు ఆహ్వానం

నరసాపురం: హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఏ) ఆధ్వర్యంలో ఈనెల 29న ఏలూరులో జరిగే నృత్యవేడుకలకు నరసాపురం శ్రీ ఆదిపరాశక్తి నృత్యనికేతనం ప్రిన్సిపాల్ వలవల అనంతలక్ష్మీదేవికి ఆహ్వానం అందింది. రాష్ట్రవ్యాప్తంగా 100 మంది నాట్యకళాకారులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. నాట్య గురువులకు సత్కారం చేస్తారని అనంతలక్ష్మీదేవి శుక్రవారం విలేకరులకు చెప్పారు.

ముదునూరిలా అభివృద్ధి చేసిన నాయకుడు లేరు



వైకేఎస్

నరసాపురం : నియోజకవర్గాన్ని ముదునూరి ప్రసాదరాజులా అభివృద్ధి చేసిన నాయకుడు గతంలో ఎవరూలేరని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు ఏడిద కోటసత్యనారాయణ(వైకేఎస్) అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీర్ఘకాల సమస్యలు తీర్చే విధంగా, నియోజకవర్గ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముదునూరి ఈ ఐదేళ్లు పని చేశారన్నారు. దేశంలోనే మూడో ఆక్వా యూనివర్సిటీ నియోజకవర్గానికి తీసుకొచ్చారని చెప్పారు. వశిష్ట వారధి కల సాకారం చేసి పనులకు టెండర్లు పిలిచేలా చేశారన్నారు. ముదునూరి ప్రసాదరాజును మరోసారి నెగ్గించుకోవడానికి నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించాలి

నరసాపురం: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పెద్ద ఎత్తున కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలని ముదునూరి సతీమణి శారదావాణి ప్రజలకు సూచించారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి పట్టణంలో చేస్తున్న ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. శుక్రవారం ఆమె పట్టణంలోని 3వవార్డు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గతంలో ఎన్నడూ ఏ నాయకుడు చేయలేదన్నారు. ముదునూరి గత ఐదేళ్ల నుంచి నియోజకరవ్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కౌన్సిలర్లు బొంతు రాజశేఖర్, వైకేఎస్,కావలి నాని, పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కాగిత సత్యవాణి, పార్టీ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ మెర్లిన్ తదితరులు ఉన్నారు.



3వ వార్డులో ప్రజలను ఓట్లు అడుగుతున్న శారదావాణి

అందుబాటులోకి మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం

- రూ.3.50 కోట్లతో నిర్మాణం
- నిరుపయోగంగా ఉన్న ఓపెన్ ఎయిర్ థియేటర్ స్థానంలో నిర్మాణం



నిరుపయోగంగా ఉన్న నరసాపురం మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ (ఫైల్)



రూ.3.50 కోట్లతో నిర్మించిన మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం

నరసాపురం : నరసాపురం ప్రాంతంలో ఇళ్లలో ఏదైనా ఫంక్షన్ చేసుకోవాలంటే బయట ప్రైవేట్ కల్యాణ మండపాల్లో లక్షల్లో ఖర్చు అవుతుంది. దీంతో మధ్య తరగతి ప్రజలు వాళ్ల ఇళ్ల వద్ద పడే ఇబ్బందులు అంతాఇంతా కాదు. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ వచ్చాక, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కృషితో ఆ సమస్యకు, కష్టానికి చెక్ పడింది. నిరుపయోగంగా ఉన్న పట్టణంలోని మునిసిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను ఓపెన్ ఆడిటోరియంగా అభివృద్ధి చేశారు. దీంతో నరసాపురంలో తక్కువ అద్దె ఖర్చుతో ఫంక్షన్ హాల్ అందుబాటులోకి రావడమే కాకుండా మున్సిపాలిటీకి కూడా ఆదాయం పెరిగింది.

ఏడాదిలోనే నిర్మాణం

మున్సిపల్ కార్యాలయానికి పక్కన అత్యంత విలువైన ప్రాంతంలో ఓపెన్ ఎయిర్ థియేటర్ ఉన్నప్పటికీ ఏమాత్రం ఉపయోగం లేకుండా ఉండేది. తో ప్రభుత్వ ఛీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ స్థానంలో రూ.3.50 కోట్లతో మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో ఏడాది క్రితం పనులు ప్రారంభించారు. పాత భవనాన్ని కూల్చేసి అక్కడ అధునాతన వసతులతో ఓపెన్ ఆడిటోరియం నిర్మాణం ఏడాదిలోనే పూర్తి చేసి ప్రారంభించారు. 1991లో రూ.5 లక్షల వ్యయంతో ఓపెన్ ఎయిర్ థియేటర్ భవనాన్ని నిర్మించారు. రెండెకరాల స్థలంలో, మునిసిపల్ కార్యాలయం పక్కనే భవన నిర్మాణం జరిగింది. అయితే థియేటర్‌లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోవడంతో వివాహాలు, ఇతర ప్రైవేట్ కార్యక్రమాల నిర్వహణకు ఏ ఒక్కరూ ముందుకు వచ్చేవారు కాదు. థియేటర్ ద్వారా మునిసిపాలిటీకి సంవత్సరానికి కేవలం రూ.3 వేలు మాత్రమే ఆదాయం వస్తుందంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం అవుతుంది. థియేటర్‌కు నెలనెలా చెల్లించే కరెంట్ బిల్లు, వాచ్‌మెన్ జీతం..ఇలా ఏడాది పొడవునా థియేటర్ నిర్వహణకు వచ్చే ఆదాయం కంటే ఖర్చే ఎక్కువే అవుతుంది.

అసలు పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం

అందుబాటులో ఎంతో విలువైన స్థలం ఉన్నా కూడా, ఆదాయం పెంచుకునే మార్గంపై గత టీడీపీ హయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టలేదు. ప్రస్తుతం పట్టణంలో కల్యాణ మండపాల కొరత తీవ్రంగా ఉంది. దీంతో ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను అభివృద్ధి చేయడంతో పాటు, అందుబాటులో ఉన్న విలువైన ఖాళీ స్థలంలో ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలని ముదునూరి భావించి ముందడుగు వేశారు. మధ్య తరగతి వారికి తక్కువ ఖర్చుతో ఫంక్షన్స్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. ప్రస్తుతం కొత్త ఓపెన్ ఆడిటోరియంలో ఫంక్షన్లు జోరుగా సాగుతున్నాయి.

మధ్యతరగతి వారికి ఉపయోగం



నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను రూ.3.50 కోట్లతో అధునాతనంగా ఓపెన్ ఆడిటోరియంగా నిర్మించాం. ఏడాదిలోనే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నాం. మధ్య తరగతివారికి ఉపయోగపడేలా ఈ ఓపెన్ ఆడిటోరియం నిర్మించాం. అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు కూడా ఇక్కడే చేసుకునేలా భవనాన్ని నిర్మించాం. అనువైన మంచి సెంటర్‌లో, పార్కింగ్‌కు కూడా ఇబ్బంది లేకుండా కొత్త ఓపెన్ ఆడిటోరియం అందుబాటులోకి వచ్చింది

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ ఛీఫ్‌విప్

గతంలో పట్టించుకోలేదు



పేద, మధ్య తరగతివారు పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్లో వేడుక చేసుకోవాలంటే లక్షల్లో ఖర్చు చేయాలి. దీంతో ఇళ్ల వద్ద ఇరుకు ప్రాంతాల్లో, అనువుగాని చోట చేసుకోవాల్సిన పరిస్థితి. మంచి ప్లేస్‌లో సెంటర్‌లో మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ నిరుపయోగంగా ఉండేది. ఆ భవనాన్ని కూల్చేసి ఓపెన్ ఆడిటోరియం నిర్మించారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఆ ఆలోచన చేయలేదు.

– మావూరి సత్యనారాయణ, నరసాపురం

అభివృద్ధి పనులు బాగా జరిగాయి



నరసాపురం నియోజకవర్గంలో గత ఐదేళ్లలో అభివృద్ధి పనులు బాగా జరిగాయి. మున్సిపాలిటీలో ఓపెన్ ఆడిటోరియం నిర్మాణం అందరికీ ఉపయోగపడేలా సాగింది. తక్కువ ఖర్చుతో ఫంక్షన్స్ చేసుకునే వెసులుబాటు కలిగింది. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలు కూడా చేసుకోవడానికి, మీటింగ్స్ పెట్టుకోవడానికి ఉపయోగపడేలా కట్టారు.

–రేవు, రాంబాబు, మొగల్తూరు

క్లుప్తంగా

నేడు చించినాడలో గోపి ప్రచారం

యలమంచిలి: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) తన భార్య మంగతాయారు, కుమారుడు సాయి బాలాజీతో కలిసి శనివారం మండలంలోని చించినాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు శుక్రవారం తెలిపారు. పార్టీ శ్రేణులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుచ్చిరాజు కోరారు.

నేడు అడబాల గార్డెన్స్‌లో బూత్ కమిటీల సమావేశం

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని అడబాల గార్డెన్స్‌లో శనివారం ఉదయం 9 గంటలకు నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల సమావేశం నిర్వహించనున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో బూత్ కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

వైభవంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహ ప్రతిష్ఠ పూజలు చేస్తున్న ఆగమ పండితులు

పెనుమంట్ర: మండలంలోని బ్రాహ్మణచెర్వు సూర్యారావుపేటలో రూ. 30లక్షలు వ్యయంతో పునఃనిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి , శ్రీభక్తాంజనేయ స్వామివార్ల నూతన దేవాలయ ప్రారంభోత్సవం శిలావిగ్రహాల ప్రతిష్ఠ శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. మార్టేరుకు చెందిన వైఖానస ఆగమ పండితులు శ్రీనివాసుల విజయ గోపాలాచార్యుల బృందం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శాంతి హోమ పూజలు నిర్వహించి అభయాంజనేయస్వామి, భక్తాంజనేయస్వామి శిలావిగ్రహాలను ప్రతిష్ఠించిన అనంతరం ఆలయాన్ని ప్రారంభించి భక్తుల దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలో సీతారామచంద్రస్వామి కల్యాణాన్ని నిర్వహించిన అనంతరం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, మాజీ సర్పంచ్ గండి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దాట్ల రంగావతి, వైఎస్సార్‌సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ వెంటే మా పయనం

పెనుమంట్ర: వృత్తిపరమైన ఇబ్బందులు, కుటుంబ సమస్యలు కారణంగా కొంతకాలంగా వైఎస్సార్ సీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న నెగ్గిపూడి మాజీ సర్పంచ్ కాకొల్లు మమత, యువన్యాయవాది, ఎస్సీసెల్ నాయకుడు కాకొల్లు విజయ్ దంపతులు శుక్రవారం వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ మేరకు గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వచ్చిన శ్రీరంగనాథరాజుకు తమ ఇంటి వద్ద దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి, ఆయన వెంటప్రచారానికి బయలుదేరారు. ఆచంటలో ఎమ్మెల్యేగా శ్రీరంగనాథరాజు, ఎంపీ ఉమాబాల గెలుపుకు తమవంతు కృషి చేసి జగనన్నను మరోసారి సీఎం చేస్తామని స్పష్టం చేశారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

మొగల్తూరు: మొగల్తూరు 1వ సచివాలయ పరిధిలో ఇద్దరు వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ వి.బాబ్జిరాజు శుక్రవారం తెలిపారు. తమకు స్వేచ్ఛ లేకపోవడం, వ్యక్తిగత నిఘాతో వేధిస్తున్నారనే కారణంతో రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు పేర్కొన్నారని ఆయన వివరించారు. మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి ఇప్పటి వరకు 49 మంది వలంటీర్లు రాజీనామా చేశారని స్పష్టం చేశారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: మండంలోని వివిధ గ్రామాలకు చెందిన వలంటీర్లు ప్రతిరోజూ రాజీనామాలు చేస్తున్నారు. తాజాగా శుక్రవారం నరసాపురం మండలంలోని కొత్త నవరసపురం గ్రామానికి చెందిన పేరూరి రాబిన్‌పాల్ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఎంపీడీఓకు తన రాజీనామాను అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని ఇప్పటి వరకూ 120 మంది వలంటీర్లు రాజీనామా చేశారన్నారు. మండలంలో పలు ఫిర్యాదులు వచ్చిన మీదట మరో 15మందిని సస్పెండ్ చేశామని వివరించారు.

పంటబోదె తవ్వకం పనుల పరిశీలన

మొగల్తూరు : మండలంలోని పలు గ్రామాల్లో పంటబోదె తవ్వకం పనులు చురుగ్గా సాగుతున్నాయి. మొగల్తూరు పంచాయతీలోని నక్కావారి పేట, ఇంజేటివారిపాలెం, పాలకమ్మచెరువు, అలాగే మండలంలోని కేపీ పాలెం సౌత్, నార్త్, శేరేపాలెం, మోడి గ్రామాల్లో పంటబోదెలను తవ్వుతున్నారు. శుక్రవారం మోడి గ్రామంలో చేపట్టిన పంట బోదె తవ్వకం పనులను, కూలీల మస్తర్లను జేఈ ఆనంద్ పరిశీలించారు.

అక్కచెల్లెమ్మలకు 'ఆసరా'


పాలకొల్లులో ఆసరా మూడో విడత చెక్కు డ్వాక్రా మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్సీలు వంకా రవీంద్రనాథ్, కవురు శ్రీనివాస్ (ఫైల్)


సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న డ్వాక్రా మహిళలు (ఫైల్)

- ఇచ్చిన హామీకి కట్టుబడి అమలు చేసిన సీఎం జగనన్న
- డ్వాక్రా మహిళలకు పూర్తిగా రుణ మాఫీ
- 4,172 సంఘాల్లోని 42,271 సభ్యులకు లబ్ధి
- 4 విడతల్లో రూ.163.83 కోట్లు చెల్లింపు

పాలకొల్లు నియోజకవర్గంలో రుణ మాఫీ వివరాలు ఇలా..

మండలం	సంఘాలు	సభ్యులు	మంజూరైన సొమ్ము (కోట్లు)	1,2,3 విడతల్లో లబ్ధి (కోట్లు)	4వ విడత లబ్ధి (కోట్లు)
పాలకొల్లు	1,301	13,159	రూ.54.71	రూ.41.03	రూ.13.68
యలమంచిలి	1,363	13,834	రూ.51.13	రూ.38.35	రూ.12.78
పోడూరు	588	5,933	రూ.24.08	రూ.18.06	రూ.6.02
పాలకొల్లు పట్టణం	920	9,345	రూ.33.91	రూ.25.43	రూ.8.48

పాలకొల్లు అర్బన్: డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 2019 ఏప్రిల్ నాటికి డ్వాక్రా సంఘాలకు ఉన్న బకాయి మొత్తం మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. రుణాలపై వడ్డీ మాఫీ చేస్తానన్నారు. చెప్పిన మాట, చెప్పినట్టుగానే అమలు చేశారని డ్వాక్రా మహిళలకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగో విడత రుణ మాఫీ సొమ్ము అక్క చెల్లెమ్మల ఖాతాల్లో జమ అవుతున్నాయి. దీంతో సీఎం జగన్‌పై డ్వాక్రా మహిళలకు పూర్తి నమ్మకం కలిగింది.

టీడీపీ హయాంలో చంద్రబాబు మోసం

2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో డ్వాక్రా, రైతు రుణ మాఫీ చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చి విస్మరించారు. 2019 అసెంబ్లీ ఎన్నికలకు మూడు నెలల ముందు పసుపు -కుంకుమ కింద ప్రతి మహిళకు రూ.10వేలు చొప్పున ఇస్తామని ప్రకటించి సక్రమంగా అమలు చేయలేకపోయారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను మహిళలు నమ్మడం లేదు.

ఇచ్చిన మాట నిలుపుకున్నారు



సీఎం జగన్ డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీ నిలుపుకున్నారు. నాకు వ్యక్తిగతంగా రూ.76 వేలు రుణ మాఫీ అయ్యింది. నాలుగు విడతల్లో వీటిని నా బ్యాంక్ ఖాతాకి జమ చేశారు. దీంట్లో అవినీతి లేదు. పారదర్శకంగా సొమ్ములు జమ చేశారు. సీఎం జగన్ సార్‌కి ధన్యవాదాలు.

– ప్రశాంతి, డ్వాక్రా మహిళ, లయన్స్‌నగర్

వ్యక్తిగతంలో రూ.95,600 లబ్ధి



మా డ్వాక్రా సంఘం పేరు సాయి లక్ష్మి స్వయం సహాయక సంఘం. సీఎం జగన్ హామీ ఇచ్చే సమయానికి రూ.9,56,000 బ్యాంక్‌కి బకాయి ఉన్నాం. రుణం మొత్తం నాలుగు దఫాలుగా మాఫీ చేశారు. నాకు వ్యక్తిగతంలో రూ.95,600 రుణం మాఫీ అయ్యింది. నాల్గో విడత సొమ్ము వారం రోజుల క్రితమే బ్యాంకు ఖాతాకి జమ అయ్యాయి.

– తనుకు శారద, డ్వాక్రా మహిళ, లంకలకోడేరు

ఆదుకున్న ఆసరా సొమ్ము



మా గ్రూపు పేరు అరుణ జ్యోతి స్వయం సహాయక సంఘం. గ్రూపు లీడరుగా పనిచేస్తున్నాను. మా గ్రూపుకి రూ.7,38,880 రుణ మాఫీ అయ్యింది. నాకు వ్యక్తిగతంలో 73,880 మాఫీ అయ్యింది. నాలుగు విడతలుగా నా ఖాతాకి సొమ్ము జమ చేశారు. అవి మా కుటుంబ అవసరాలకు ఎంతో ఉపయోగపడ్డాయి. సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.

– చింతా కనకదుర్గ, డ్వాక్రా మహిళ, లంకలకోడేరు

టీడీపీ జెండా స్థూపానికి తెలుపు రంగు

సాక్షి ఎఫెక్ట్

పాలకొల్లు అర్బన్: శివదేవుని చిక్కాల పంచాయతీ చెరువు గట్టున టీడీపీ జెండా స్థూపానికి శుక్రవారం తెలుపు రంగు వేసినట్లు సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో అనుపమ తెలిపారు. రాజకీయ పార్టీ జెండా స్థూపాలకు తెలుపు రంగు వేయాలని అన్ని పంచాయతీల కార్యదర్శులకు సూచనలు చేశామన్నారు. శివదేవునిచిక్కాలలో సిబ్బంది తప్పిదం వల్ల పసుపు రంగు తొలగించలేదన్నారు. శుక్రవారం జెండా స్థూపానికి తెలుపు రంగు వేసినట్టు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా జెండా స్థూపాలకు తెలుపు రంగు వేయకపోతే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో అనుపమ కోరారు.


పాలకొల్లు శివదేవుని చిక్కాలలో టీడీపీ జెండా స్థూపానికి తెలుపు రంగు వేసిన దృశ్యం

బూత్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి


పూలపల్లిలో బూత్ కమిటీలతో మాట్లాడుతున్న టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు

టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు

పాలకొల్లు అర్బన్: పోలింగ్ సమయంలో బూత్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు సూచించారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో శుక్రవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకొల్లు మండల బూత్ కమిటీల కన్వీనర్లు, సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకుల సమావేశంలో శేషుబాబు మాట్లాడారు. బూత్‌లో కూర్చున్న ఏజెంట్లు కచ్చితంగా ఒకరిని రిజర్వులో పెట్టుకోవాలన్నారు. ఓటరును నిశితంగా పరిశీలన చేయాల్సిన బాధ్యత ఏజెంట్లపై ఉందని సూచించారు. అలక్ష్యంగా వ్యవహరిస్తే పార్టీకి నష్టం కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు, మరణాలు, వలస ఓట్లు జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, మండల పార్టీ గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, జేసీఎస్ మండల కన్వీనర్ రెడ్డిమాను నాగేంద్ర, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి విన్సెన్‌బాబు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, పార్టీ సీనియర్ నాయకులు గుమ్మాపు సూర్యవరప్రసాద్, ఉనికెల శ్రీనివాస్, గ్రామ పార్టీ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో రాతి ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన


ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన హోమపూజల్లో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక సలాదివారి తోట 20వ వార్డు ప్రాంతంలో రెండేళ్ల క్రితం నూతనంగా పునర్నిర్మాణం చేసిన సీతారామ సహిత దాసాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం రాతి ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన చేశారు. మూడు రోజులుగా సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. ధ్వజ స్తంభం ప్రతిష్ఠ అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొర్రగింజల రవిశంకర్, కొరగింజల సుబ్బారావు, మేడిశెట్టి కేశవరావు, బోగా సత్యనారాయణ, కొరగింజల శ్రీను, హనుమంతురావు, జోగి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ప్రజల ఆశీస్సులు

యలమంచిలి: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) తన ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు. తన భార్య మంగతాయారుతో కలిసి శుక్రవారం ఆయన గంగడుపాలెం, మట్లపాలెంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. పేదల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా సంక్షేమపాలన కొనసాగించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని గోపి కోరారు. గత ఎన్నికల సమయంలో నవరత్నాల పేరిట ఇచ్చిన వాగ్దానాలతోపాటు ఇంకా అనేక పథకాలను జగనన్న అమలు చేశారని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగేందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్, సర్పంచ్ చల్లా లక్ష్మి, ఎంపీటీసీ కడలి సునీత, మట్లపాలెం, గంగడుపాలెం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడలి నరసింహస్వామి, కొల్లాటి పెద్దిరాజు నాయకులు చల్లా విశ్వేశ్వరరావు, విశ్వనాథపల్లి రాంప్రసాద్, మేడా భైరవమూర్తి, కొల్లు మాధవరావు, కోరం చిట్టిబాబు, చిట్టూరి శ్రీనివాసరావు, వినుకొండ రవి, బోనం బులివెంకన్న, గుబ్బల వేణు, గుర్రాల వెంకట్రావు పాల్గొన్నారు.


యలమంచిలి : మట్లపాలెంలో తన భార్య మంగతాయారుతో కలిసి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి


పాలకొల్లు: 18వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), నాయకులు

సంక్షేమ సారథి సీఎం జగన్‌ని ఆశీర్వదించండి

18వ వార్డులో గుడాల గోపి ఎన్నికల ప్రచారం

పాలకొల్లు అర్బన్: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఓటర్లను కోరారు. పట్టణంలోని 18వ వార్డు బెత్లహాంపేట, రాజీవ్ కాలనీ, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం గుడాల గోపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ రెండోవసారి ప్రమాణ స్వీకారం చేయగానే అవ్వాతాతలకు వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ పంపించే ఏర్పాటు చేస్తారని చెప్పారు. పేద, మధ్య తరగతి వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదలంతా సంతోషించేలా సీఎం జగన్ మ్యానిఫెస్టో సిద్ధం చేస్తున్నారన్నారు.

మోడల్ పట్టణంగా పాలకొల్లు

ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ పాలకొల్లు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతానని గుడాల గోపి హామీ ఇచ్చారు. ప్రధాన సమస్యలన్నింటినీ అధికారంలోకి వచ్చిన 6 నెలలలోపు పరిష్కరిస్తానన్నారు. పట్టణంలోని అన్ని మునిసిపల్ పార్కులను అభివృద్ధి చేసి ఆహ్లాదకర వాతావరణం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని గోపి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, వార్డు ఇన్‌చార్జ్ రామాంజుల పెదమధు, వార్డు నాయకులు కొండేటి వరదరాజు, పసుపులేటి వీరాస్వామి, సనమండ వీరాస్వామి, రామాంజుల చినమధు, సనమండ సురేష్, పసుపులేటి రమేష్, సాలా శ్రీను, బండి రమేష్, పెచ్చెట్టి కృష్ణాజీ, మద్దా చంద్రకళ, పెదపాటి పెద్దిరాజు, షేక్ ఛాంద్‌బీబీ, చెన్ను విజయ్ పాల్గొన్నారు.

శ్రీరంగనాథరాజుకు కాపు సంఘ నాయకుల మద్దతు

పెనుగొండ: మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు పెనుగొండ మండలం నక్కావారిపాలేనికి చెందిన పలువురు కాపు సంఘ నాయకులు మద్దతు ప్రకటించారు. గురువారం రాత్రి పెనుగొండలోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి వైఎస్సార్ సీపీకి అండగా ఉంటామని తెలిపారు. వర్గ భేదాలు లేకుండా ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి సంక్షేమాన్ని అందించారని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు అన్నారు. గతంలో గత పాలకులు కించపరుస్తూ వ్యాఖ్యలు చేస్తూ, చివరకు సంక్షేమాన్ని సైతం అందించకుండా అడ్డుకునేవారన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అర్హతే ప్రామాణికంగా వలంటీర్లు సేవలందించారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏడిద కోదండ చక్రపాణి, కొమ్మిరెడ్డి హిమదత్, గాజుల బులిపుల్లారావు, సుంకర నాగాబాబు, కాపిశెట్టి మణికంఠ, రాజేష్‌లతో పాటు నక్కావారి పాలెం వాసులు నక్కా కృష్ణ, నక్కా సూర్యనారాయణ, సార శివప్రసాద్, అడ్డాల నాగేష్, పొల్నాటి వెంకన్న, దార్లంక శ్రీను, దాసిరెడ్డి దుర్గయ్య, దాసిరెడ్డి వెంకటరత్నం, నక్కా సూరి, నక్కా పెదకాపు, ఉమ్మిడి సత్యనారాయణ, నక్కా వెంకన్న, నక్కా చినబాబు, దివి నాగులు, ఉమ్మిడి రాఘవేంద్ర, దివిసాయి, నక్కాలక్ష్మీ నారాయణలు పాల్గొన్నారు.


మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు మద్దతు తెలుపుతున్న నక్కావారిపాలెం గ్రామస్తులు

ఆదుకునే వారికి అండగా నిలవాలి

పెనుగొండ: కరోనా, వరదలు వంటి ఇతర ఆపత్కాలంలోనూ ఆదుకునే వారికి అండగా నిలవాలంటూ మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు కోరారు. శుక్రవారం పెనుగొండలోని కంబాల వారి వీధి, జవ్వాది వారి వీధిల్లో శ్రీరంగనాథరాజు, గూడూరి ఉమాబాలలకు మద్దతు ప్రచారం నిర్వహించి రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. కరోనాతో పెనుగొండలో నాలుగైదు నెలలు పాటు ప్రజలు అష్టకష్టాలు పడితే మాజీ మంత్రిశ్రీరంగనాథరాజు తప్ప ఏ ఇతర నాయకుడూ ప్రజలవైపు కన్నెత్తి చూడలేదన్నారు. తూతూ మంత్రంగా పరామర్శలు చేసి వెళ్లిపోతే ఉపయోగం ఏముంటుంది? అని ప్రశ్నించారు. ప్రజలకు అండగా నిలిచి, భరోసా నిస్తూ వారికి కావాల్సిన నిత్యావసర వస్తువులతో పాటు, నిత్యం పౌర సేవలు అందించే విధంగా శ్రీరంగనాథరాజు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన రామయ్య, మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, బాలం సత్తిరాజు, సుంకర నాగబాబు,పార్టీ నాయకులు దంపనబోయిన బాబూరావు, ఆసునగరి, కంబాల నగర స్వామి, కంబాల బాబూలు, పంచాయతీ సభ్యులు త్సవటపల్లి మంగతాయారుబుజ్జి, పూతినీడి శ్రీను, దొమ్మేటి దేవి చందు, ఆదిరెడ్డి సన్యాసిరావు, చేవూరి శ్రీదేవి శ్రీను, వెలగల శ్రీనివాస రెడ్డి, లింగోలు భాస్కరరావు, గాజుల బులి పుల్లారావు, వేండ్ర లీలా వెంకట రమణ పాల్గొన్నారు.


పెనుగొండలో శ్రీరంగనాథరాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న తనయుడు నరేష్‌రాజు

మూడు నామినేషన్ల తిరస్కరణ

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ ముగిసే సరికి 19 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలన అధికారి ఎమ్ దీప (ఐఏఎస్) అధికారి పర్యవేక్షణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బీఎస్ నారాయణరెడ్డి నామినేషన్లు పరిశీలన చేశారు. పరిశీలన అనంతరం మూడు నామినేషన్లను తిరస్కరించారు. గుడాల మంగాదేవి, నిమ్మల సూర్యకుమారి, కొలుకులూరి నాగ భాస్కరరావుల నామినేషన్లు తిరస్కరించారు. ప్రస్తుతం 16 మంది నామినేషన్లు ఆమోదించినట్లు ఆర్వో నారాయణరెడ్డి తెలిపారు. నామినేషన్లు ఉపసంహరణ సమయం 29వ తేదీ వరకూ ఉందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్, బహుజన సమాజ్, వైఎస్సార్‌సీపీ, తెలుగుదేశం, పిరమిడ్, జై భారత్ పార్టీల నుండి ఆరుగురు అభ్యర్థులు పది మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు మొత్తం 16 మంది బరిలో ఉన్నారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు పాల్గొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలన అధికారి ఎం దీప ఆర్వో కార్యాలయానికి వచ్చి నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్వో కార్యాలయంలో అన్ని సెక్షన్లలో రికార్డులు పరిశీలించారు. వివిధ అంశాలపై ప్రశ్నించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు.


సాధారణ పరిశీలన అధికారి దీప ఆధ్వర్యంలో నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్వో, అధికారులు


ఆర్వో కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎన్నికల సాధారణ పరిశీలన అధికారి దీప

ముగిసిన నామినేషన్ల పరిశీలన

పెనుగొండ: ఆచంట అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీకి దాఖలైన నామినేషన్ల పరిశీలన పూర్తయిందని నియోజకవర్గ ఆర్వో, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో స్క్రూటినీ నిర్వహించారు. వీటిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు మూడు సెట్లు, టీడీపీ అభ్యర్థి పితాని సత్యనారాయణ 4 సెట్లు, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి అలూరి చిన్నారావు మూడు సెట్లు, జైభారత్ నేషనల్ అభ్యర్థి వెలగల శ్రీనివాస రెడ్డి రెండు సెట్లు, జైభారత్ భీమ్‌రావ్ అభ్యర్థి కాకి శ్యామ్‌కుమార్ రెండు సెట్లు, జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక అభ్యర్థి అల్లాడి సూర్యభాస్కరరావు ఒక సెట్, జాతీయ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి ఎస్‌వీ సత్యనారాయణ రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థులు రామోజు పూర్ణ చంద్రశేఖర్, గోగి గోపాలకృష్ణ, చికిలే కృష్ణబాబు, సికిలి రత్నరాజు ఒక సెట్టు నామినేషన్లను ఆమోదించినట్లు తెలిపారు. ప్రధాన అభ్యర్థులకు ఆయా పార్టీలు ఇచ్చిన బీ-ఫామ్ ప్రకారం ప్రత్యామ్నాయ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించామన్నారు. 13 మంది నామినేషన్లు దాఖలు చేశారని, 11 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించామన్నారు. సహాయ ఆర్వో ఐవీ సెట్టి, డిప్యూటీ తహసీల్దారు రామ్ ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.


ఆచంటలో ఆర్వో కార్యాలయంలో పరిశీలనలో పాల్గొన్న అభ్యర్థుల ప్రతినిధులు